

బాల్కొండలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది




భీమ్‌గల్‌లో ..



మాక్లూర్‌లో సేకరించిన మట్టితో మండల అధికారులు, జీపీ కార్యదర్శులు

# 'మేరా మట్టి-మేరా దేశ్' ర్యాలీలు

## గ్రామాల నుంచి మట్టి, బియ్యం సేకరణ

నమస్తే తెలంగాణ యంత్రాంగం, అక్టోబర్ 25 : అమృత కలశ యాత్రలో భాగంగా పలు గ్రామాల్లో మేరా మట్టి – మేరా దేశ్ ర్యాలీని బుధవారం నిర్వహించారు. ధర్పల్లిలో ఎంపీడీవో లక్ష్మణ్ ఆధ్వర్యంలో మండలంలోని అధికారులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీవో రాజేశ్, పంచాయతీ కార్యదర్శులు, వైద్యసిబ్బంది, ఐసీడీఎస్, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు. జక్రాన్‌పల్లి మండలకేంద్రంలో ఎంపీడీవో బ్రహ్మానందం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. వివిధ గ్రామాల నుంచి మట్టి, బియ్యాన్ని సేకరించి జిల్లా యూత్ వెల్ఫేర్ అధికారి శైలికి పంపారు. కార్యక్రమంలో ఎంపీపీ కుంచాల విమలా రాజు, తహసీల్దార్ ఎంఏ.ఖలీం, గిర్దావర్ ప్రవీణ్, మండల పశు వైద్యాధికారిణి శిరీష, ఎంఈవో శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

డిచ్‌పల్లిలో అమృత్ కలశ యాత్రను ఎంపీడీవో గోపీబాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎక్స్ సర్వీస్‌మెన్, బర్ధిపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి వసంత్‌రావును సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది పాల్గొన్నారు. వర్ని మండల కేంద్రంలో అధికారులు అమృత్ కలశ యాత్ర నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శులు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు ర్యాలీలో పాల్గొన్నారు. నిర్వహించారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు సేకరించిన సాగు భూముల వద్ద సేకరించిన మట్టిని, ధాన్యాన్ని అధికారులకు అందజేశారు. ఎంపీడీవో బషీరుద్దీన్, ఎంపీవో చందర్, వైద్యాధికారిణి ప్రసన్న పాల్గొన్నారు.

నిజామాబాద్ రూరల్‌లో ఎంపీడీవో మల్లేశ్, ఎంపీవో మధురిమ ఆధ్వర్యంలో అమృత కలశ యాత్ర నిర్వహించారు. గుండారం గ్రామానికి చెందిన వారం గంగాధర్, గంగాధర్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి హీరాజాదవ్, సూపరింటెండెంట్ ప్రవీణ్‌రెడ్డి, ఏపీవో పద్మ, టీఏలు ప్రభాకర్‌రెడ్డి, హరీందర్, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ భాస్కర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. చందూర్‌లో అమృత కలశ యాత్రను నిర్వహించి ఆర్మీ జవాన్లను సన్మానించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో నీలావతి, ఉప తహసీల్దార్ ఆసియా బేగం, అధికారులు పాల్గొన్నారు.



చందూర్‌లో ఆర్మీ జవాన్లను సన్మానించి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, గ్రామస్తులు

భీమ్‌గల్ పట్టణంలో ఎంపీడీవో లక్మ రాజేశ్వర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 27 గ్రామాల నుంచి మట్టి, బియ్యం తీసుకువచ్చి రెండు కుండల్లో వాటిని ఉంచి ర్యాలీ నిర్వహించినట్లు ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్, ఐకేపీ, ఎన్ఆర్ఈజీఎస్, రెవెన్యూ, ఐసీడీఎస్, విద్యాశాఖ, వెటర్నరీ, అగ్రికల్చర్ శాఖల సిబ్బంది ర్యాలీలో పాల్గొన్నారు.

బాల్కొండ మండల కేంద్రంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీ కొనసాగింది. తహసీల్దార్ కార్యాలయం, ఎస్‌హెచ్‌వో, ఏపీవో, టీఏలు, ఎఫ్ఏలు, మేట్స్, పంచాయతీ కార్యదర్శులు కారోబార్లు, ఐకేపీ ఏపీఎం, సీసీలు, ఏఈవోలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఏర్గట్ల మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నుంచి అధికారులు ర్యాలీ ప్రారంభించారు. అన్ని వీధుల్లో ర్యాలీ కొనసాగింది. మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో నుంచి సేకరించిన మట్టి, బియ్యాన్ని సేకరించి ఢిల్లీకి పంపించనున్నట్లు అధికారులు తెలిపారు. ఎయిర్ ఫోర్స్‌లో సేవలందించిన మాజీ సైనికుడు శ్రీరాముల రత్నయ్యను అధికారులు సన్మానించినట్లు ఎంపీడీవో కర్నె రాజేశ్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో శివచరణ్ తదితరులు పాల్గొన్నారు.

మాక్లూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జైక్రాంతి అధ్యక్షతన ర్యాలీ నిర్వహించారు. ముందుగా మాదాపూర్‌లో జీపీ కార్యదర్శులు, ఈజీఎస్ ఎఫ్ఏలు, టీఏలతో కలిసి కలషాలతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పీఆర్ఏఈ శ్రీనివాస్, ఈజీఎస్ ఏపీఎం ఓంకార్, జీపీ కార్యదర్శులు మోహన్, రాకేశ్, చంద్రశేఖర్, మహేశ్, సురేశ్, సుప్రియ, వినయ్, ఫీల్డ్ అసిస్టెంట్లు, టీఏలు పాల్గొన్నారు.

ఎడపల్లి మండల కేంద్రంలో ఎంపీడీవో గోపాలకృష్ణ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం నుంచి మంగళ్‌పాడ్ చౌరస్తా వరకు ర్యాలీ కొనసాగింది. కార్యక్రమంలో అధికారులు, అంగన్ వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



ఏర్గట్లలో మాజీ సైనికుడిని సన్మానిస్తున్న అధికారులు




ఎడపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు




జక్రాన్‌పల్లిలో...



నిజామాబాద్ రూరల్‌లో..

## నేడు బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

మోర్తాడ్/ఏర్గట్ల, అక్టోబర్ 25: బీఆర్ఎస్ మండల కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం గురువారం మధ్యాహ్నం 1గంటకు దోన్‌పాల్ రోడ్డులో ఉన్న ఆర్ఎన్‌బీ ఫంక్షన్‌హాల్ నిర్వహించనున్నట్లు పార్టీ మోర్తాడ్ మండల అధ్యక్షుడు కల్లెడ ఏలియా తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి హాజరవుతున్నారని, అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

తాళ్లరాంపూర్‌లోని ఫంక్షన్‌హాల్‌లో మండల స్థాయి పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులతో గురువారం సమావేశం ఉంటుందని, మంత్రి వేముల ముఖ్య అతిథిగా హాజరవుతారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎనుగందుల రాజపూర్ణానందం తెలిపారు. అన్ని గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఉదయం 10గంటలకు హాజరు కావాలని కోరారు.

## మెండోరా మండలంలో రేపు..

మెండోరా, అక్టోబర్ 25: మండలంలోని పోచంపాడ్ 44వ నంబర్ జాతీయ రహదారి ఎక్స్ రోడ్డు వద్ద ఉన్న ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం బీఆర్ఎస్ మండల స్థాయి కార్యకర్తలు, నాయకుల సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు నాగంపేట్ శేఖర్‌రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమావేశానికి మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి హాజరవుతారని, సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ బురుకల సుకన్యా కమలాకర్, జడ్పీటీసీ తలారి గంగాధర్, వేల్పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణా నవీన్‌గౌడ్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

ఏర్గట్ల, అక్టోబర్ 25: మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో ఇద్దరు మృతి చెందగా రెండు బాధిత కుటుంబాలకు ప్రజాప్రతినిధులు ఆర్థిక సాయంతోపాటు నిత్యావసర సరుకులను బుధవారం అందజేశారు. బీఆర్ఎస్ తరపున అండగా ఉంటామని ప్రజాప్రతినిధులు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ కొలిప్యాక ఉపేందర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు గుల్లె రాజేశ్వర్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు జక్కని మధుసూదన్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తుపాకుల శ్రీనివాస్‌గౌడ్, పార్టీ నాయకులు లక్కం నర్సయ్య, గన్నారపు రాజేశ్వర్, బోడ గణేశ్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

## దొంగతనం కేసులో ఇద్దరికి జైలుశిక్ష

బాల్కొండ, అక్టోబర్ 25: బోదేపల్లి గ్రామంలోని రైతు మోటరు పంపులను దొంగలించిన నోముల వినయ్, ఎల్లప్పకు ఆర్మూర్ జడ్జి వేముల దీప్తి ఏడాది సాధారణ జైలు శిక్ష విధించారని ఎస్సై గోపి బుధవారం తెలిపారు. నిందితులు గత సంవత్సరం చోరీ చేయగా పట్టుకుని అరెస్ట్ చేసి వారి నుంచి దొంగలించిన మోటర్లను రికవరీ చేశామని ఎస్సై తెలిపారు. ఈ కేసును పీపీ రాజేశ్వరి సాక్షుల తరపున వాదనలు వినిపించారు. బుధవారం ఆర్మూర్ జడ్జి తీర్పు వెల్లడించారని తెలిపారు.

## నేడు బాగేపల్లిలో సీఎం బ్రేక్‌ఫాస్ట్ ప్రారంభం

రెంజల్, అక్టోబర్ 25: బాగేపల్లి గ్రామంలో గురువారం సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించనున్నట్లు ఇన్‌చార్జి ఎంఈవో రామారావు బుధవారం ఒక ప్రకటనలోతెలిపారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు కొత్త మెనూ ప్రకారం సీఎంబ్రేక్‌ఫాస్ట్‌ను హెచ్‌ఎం నరేంద్రశేఖర్, ఎస్ఎంసీ చైర్మన్ ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు.

## అక్కపై దాడి చేసిన చెల్లెలిపై కేసు

ఆర్మూర్, అక్టోబర్25: అక్కపై దాడి చేసిన చెల్లెలిపై ఆర్మూర్ పోలీసులు బుధవారం కేసు నమోదు చేశారు. పెర్కిట్‌కు చెందిన అక్క శ్రావణిపై మామిడిపల్లిలో నివాసం ఉంటున్న చెల్లె సౌమ్యకు మధ్య డబ్బుల విషయంలో తగాదా ఏర్పడింది. చెల్లెలు సౌమ్య అక్క శ్రావణిపై దాడికి పాల్పడడంతో తలకు బలమైన గాయమైంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.